# బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్

BSNLEU

### ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్

## బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ డిమాండ్స్ పై ఐక్యవేదికతో 1.5.2015న సెక్రెటరీ డి ఓ టి జరిపిన చర్చల సారాంశం

బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం ఏప్రిల్ 21, 22న ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశవ్యాపితముగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, అధికారులు అపూర్వ స్థాయిలో సమ్మె చేసిన అనంతరం సెక్రెటరీ డిఓటి శ్రీ రాకేశ్ గార్గ్, ఐక్యవేదిక నాయకులతో 1.5.2015న చర్చలు జరిపారు. సెక్రెటరీ డిఓటితో పాటు డిఓటి స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి రీటా టియోతియా, మెంబర్ ఫైనాన్స్ శ్రీమతి అన్నీ మోరేస్, మెంబర్ (సర్వీసెస్) శ్రీ ఎన్.కె.యాదవ్, యుఎస్ఓ ఫండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి అరుణా సుందర్‌రాజన్, జాయింట్ సెక్రెటరీ (టి) శ్రీ వి. ఉమాశంకర్, డైరెక్టర్ (పిఎస్‌యు) శ్రీ సంజీవ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. బిఎస్ఎన్ఎల్ తరపున సిఏండి శ్రీ అనుపమ్ శ్రీవాస్తవ, ఈడి (ఫైనాన్స్) శ్రీమతి సుజాతారాయ్, సీనియర్ జిఎం (ఎస్ఆర్) శ్రీ షమీమ్ అఖ్తర్ పాల్గొన్నారు.

ఐక్యవేదిక తరపున ఐక్యవేదిక ఛైర్మన్ కా. చందేశ్వర్ సింగ్, కన్వీనర్ కా. వి.ఎఎన్. నంబూదిరి, బిఎస్ఎన్ఎల్ ఈయు జనరల్ సెక్రెటరీ కా. పి. అభిమన్యు మరియు అన్ని నాన్-ఎగ్జిక్యూటివ్/ఎగ్జిక్యూటివ్ యూనియన్ల/అసోసియేషన్ల జనరల్ సెక్రెటరీలు/ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చలలో వివిధ డిమాండ్స్ పై డిఓటి స్పందన ఈ క్రింది విధముగా వున్నది.

***1) గ్రామీణ ప్రాంతాల ల్యాండ్ లైన్స్ పై వస్తున్న నష్టాలకు పరిహారం :*** బి ఎస్ ఎన్ ఎల్ కు గ్రామీణ ప్రాంతాల ల్యాండ్ లైన్స్ పై సంవత్సరానికి రు.10,000 కోట్లు నష్టం వస్తున్నది. ఈ నష్టానికి పూర్తి పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వము బిఎస్ఎన్ఎల్ ఏర్పడిన సందర్భముగా హామీ యిచ్చింది. కాబట్టి ఈ నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని ఐక్యవేదిక కోరింది. టిఆర్ఏఐ సిఫార్సుల ప్రకారం యుఎస్ఓ ఫండ్ నుండి ఈ నష్ట పరిహారాన్ని చెల్లిస్తామని డిఓటి సెక్రెటరీ అన్నారు. (కానీ 2012-13 తరువాత గ్రామీణ ప్రాంతాల ల్యాండ్ లైన్స్ పై బిఎస్ఎన్ఎల్‌కు నష్ట పరిహారాన్ని టిఆర్ఏఐ సిఫార్సు చేయలేదు. కాబట్టి 2012-13 తరువాత వచ్చిన నష్టాలకు పరిహారం లేదని డిఓటి అన్నట్లే.)

***2) టిఆర్ఏఐ సిఫార్సు మేరకు గ్రామీణ ప్రాంతాల ల్యాండ్‌లైన్స్ పై బిఎస్ఎన్ఎల్‌కు 2012-13 సంవత్సరానికి రు. 1250 కోట్లు చెల్లింపు:*** ఈ సొమ్ము చెల్లింపుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమయింది. దీనిని త్వరలో యు ఎస్ ఓ ఫండ్ నుండి చెల్లించటం జరుగుతుంది.

***3) బిఎస్ఎన్ఎల్‌కు రు. 6724 కోట్ల బిడబ్ల్యూఏ స్పెక్ట్రమ్ చార్జి వాపసు:*** కమ్యూనికేషన్స్ మంత్రిగారు స్వయంగా ఈ సమస్యని ఆర్థిక మంత్రితో చర్చిస్తున్నారు.(2014-15లో రు.100 కోట్లు, 2015-16 బడ్జెట్‌లో రు. 830కోట్లు మాత్రమే ఇందుకు కేటాయించటం జరిగింది. కాబట్టి అదే ఇచ్చే అవకాశం వున్నది. అంతకన్నా ఎక్కువ ఇవ్వాలంటే బడ్జెట్ కేటాయింపు పెంచేందుకు ఆర్థిక మంత్రి అంగీకరించాలి.)

***4) బిఎస్ఎన్ఎల్ నుండి అది చెల్లించాల్సిన అవసరం లేనప్పటికి లెక్కల పొరపాటువలన ఆదాయపు పన్ను శాఖ వసూలుచేసిన 7000 కోట్లు అదనపు ఆదాయపు పన్నును వాపసు చేయాలి:*** బిఎస్ఎన్ఎల్ ఏర్పడినప్పటినుండి గత 14 సంవత్సరాలుగా బిఎస్ఎన్ఎల్ లెక్కలను డిఓటి సరిచూడటం లేదు. దీని వలన బిఎస్ఎన్ఎల్, డిఓటికి చెల్లించిన లైసెన్సు ఫీజు తదితరాలపై కూడా ఆదాయపు పన్నును చెల్లించాల్సి వచ్చింది. ఈ విధముగా చెల్లించాల్సిన దానికన్నా రు. 7000 కోట్లు ఎక్కువగా ఆదాయపు పన్నును బిఎస్ఎన్ఎల్ చెల్లించింది. ఈ సొమ్మును రీఫండ్ చేయాలని కోరుతూ బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఇన్‌కమ్ టాక్స్ అపలేట్ ట్రిబ్యూనల్‌కు వెళ్లింది. కాబట్టి ఈ సొమ్మని బిఎస్ఎన్ఎల్‌కు తిరిగి ఇవ్వాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ సమస్య ఇటీవలే తమ దృష్టికి వచ్చిందని డిఓటి సెక్రెటరీ అన్నారు. జాయింట్ సెక్రెటరీ (టి) ఆధ్వర్యంలో నియమించబడిన ఒక కమిటీ ఈ లెక్కలు సరిచూస్తున్నదని, ఈ పని మే 2015 కల్లా పూర్తి అవుతుందని డిఓటి సెక్రెటరీ హామీ యిచ్చారు.

***5) TERM సెల్‌కు డెప్యూట్ అయిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతనాల ఖర్చును డిఓటి భరించాలి:*** ఇప్పటివరకు చెల్లించిన వేతనాలకు అయిన రు. 400 కోట్లు బిఎస్ఎన్ఎల్‌కు డిఓటి చెల్లించాలి. దీనిని పరిశీలించేందుకు అంగీకరించారు.

***6) పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను బిఎస్ఎన్ఎల్ నుండి పే స్కేల్ మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై మాత్రమే వసూలు చేయాలి, ఇప్పటివరకు బేసిక్ పే పై అయ్యే దానికన్నా అదనముగా వసూలు చేసిన రు.2400 కోట్లు బిఎస్ఎన్ఎల్ కు వాపసు చేయాలి:*** ఈ సమస్యని పరిశీలించేందుకు డిఓటి సెక్రెటరీ అంగీకరించారు.

***7) ఎక్విప్‌మెంటు కొనుగోలుకు బిఎస్ఎన్ఎల్‌కు ప్రభుత్వము రు. 10,000 కోట్లు రుణాన్ని 1 శాతం వడ్డీకి ఇవ్వాలి:*** ఈ డిమాండ్‌కు అంగీకరించలేదు. బిఎస్ఎన్ఎల్‌కు ప్రభుత్వం ఈ విధంగా తక్కువ వడ్డీకి ఋణసహాయం అందిస్తే అది ప్రయివేటు టెలికాం ఆపరేటర్ల పట్ల వివక్షతను ప్రదర్శించినట్లవుతుందని, ప్రభుత్వము ప్రభుత్వరంగ సంస్థలను, ప్రయివేటురంగ సంస్థలను సమదృష్టితో చూడాలని డిఓటి సెక్రెటరీ అన్నారు. ప్రయివేటు ఆపరేటర్ల లాగానే బిఎస్ఎన్ఎల్ కూడా తన నెట్‌వర్క్ విస్తరణకు కావాల్సిన రుణాన్ని బ్యాంకుల నుండి తెచ్చుకోవాలని అన్నారు. (వాస్తవానికి ప్రభుత్వము బిఎస్ఎన్ఎల్ పట్ల వివక్షత ప్రదర్శించింది. 2008 నుండి 2012 వరకు మొబైల్ ఎక్విప్‌మెంటు కొననీయకుండా టెండర్లు రద్దు అయ్యేలా అనేక అనవసర అభ్యంతరాలు సృష్టించి బిఎస్ఎన్ఎల్‌ను దెబ్బతీసి ప్రైవేటు కంపెనీలని ప్రోత్సహించింది. ఈ అన్యాయాన్ని సరిచేయటానికి బిఎస్ఎన్ఎల్‌కు ఎక్విప్‌మెంటు కొనుగోలుకు ప్రభుత్వం రు.10,000 కోట్లు 1 శాతం వడ్డీకి అప్పు ఇవ్వాలని ఐక్య వేదిక చాలా సమంజసంగా డిమాండ్ చేసింది. అయినప్పటికి డిఓటి ఈ డిమాండ్‌ను తిరస్కరించింది)

***8) బిఎస్ఎన్ఎల్-ఎంటిఎన్ఎల్ విలీనం వద్దు:*** ఎంటిఎన్ఎల్‌కు వున్న రు. 20,000 కోట్లు అప్పులు తీర్చకుండా, ఎంటిఎన్ఎల్‌లో ప్రైవేటు పరం చేసిన వాటాలను తిరిగి కొనకుండా, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా బిఎస్ఎన్ఎల్-ఎంటిఎన్ఎల్‌ల విలీనం చేయవద్దని ఐక్య

వేదిక డిమాండ్ చేసింది. ఈ విషయంలో ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదనీ, నిర్ణయం తీసుకునే ముందు యూనియన్లు లేవనెత్తిన ఈ సమస్యలు పరిశీలిస్తామని డి ఓ టి సెక్రెటరీ అన్నారు.

*9) డైరెక్టర్ (ఫైనాన్స్), డైరెక్టర్ (హెచ్ ఆర్), డైరెక్టర్ (సి ఎం) పోస్టుల భర్తీ:* ఈ పోస్టుల భర్తీకి డిఓటి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నది.

*10) భూమి మరియు ఆస్తులు బిఎస్ఎన్ఎల్‌కు బదిలీ:* డిఓటి నుండి బిఎస్ఎన్ఎల్‌కు భూములు మరియు ఆస్తులు బదిలీ త్వరగా అయ్యేందుకు తగిన చర్యలు తీసుకుంటామని డిఓటి సెక్రెటరీ అన్నారు.

*11) బిఎస్ఎన్ఎల్ సర్వీసులనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు/ప్రభుత్వరంగ సంస్థలు తీసుకోవాలని ఆదేశించాలి:* ఈ డిమాండ్‌ను డిఓటి సెక్రెటరీ అంగీకరించలేదు. బిఎస్ఎన్ఎల్ సర్వీసులపై అనేక కంప్లైంట్లు వున్నందున ఈ పరిస్థితిలో ప్రభుత్వం ఇందుకు అంగీకరించదని అన్నారు. సర్వీసుల అందజేతలో ఎదురవుతున్న ఇబ్బందులకు కారణాలు ఎక్విప్‌మెంటు, పరికరాలు సకాలంలో ఉద్యోగులకు ఇవ్వలేక పోవటమే నని, సర్వీసుల మెరుగుదలకు తాము అనేక ప్రతిపాదనలు మేనేజిమెంటుకు సమర్పించామని ఐక్యవేదిక నాయకులు అన్నారు.

*12) జూన్ 2013లోగా రిటైరయిన వారికి 78.2% ఐడిఏ మెర్జర్ ప్రకారం పెన్షన్ రివిజన్:* దీనికి సంబంధించిన కేబినెట్ నోట్‌ను తయారు చేస్తున్నామని, త్వరలోనే దీనిని ఫైనలైజ్ చేస్తామని డిఓటి సెక్రెటరీ అన్నారు. (ఈ కేబినెట్ నోట్‌ని డిఓటి ఫైనలైజ్ చేసిన తరువాత, కేబినెట్ ఆమోదానికి పంపించాలి.)

*13) పెన్షన్ రివిజన్:* బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ సమస్యని 7వ పే కమిషన్‌కు నివేదించాలని ఐక్యవేదిక కోరింది. 7వ పే కమిషన్ పరిశీలనాంశాలలో బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల పెన్షన్ రివిజన్ లేదని, ఈ సమస్యకి తగు పరిష్కారాన్ని చూపించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతామని డిఓటి సెక్రెటరీ అన్నారు.

*14) పెన్షన్ చెల్లింపు విషయంలో 60:40 ఆర్డర్‌ను రద్దు చేయాలి, పెన్షన్ ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించాలి:* లైసెన్సు ఫీజు, సర్వీసు చార్జి, కార్పొరేట్ పన్ను, డివిడెండు తదితర రూపాలలో బిఎస్ఎన్ఎల్, డిఓటికి చెల్లించేదానిలో 60 శాతం వరకే డిఓటి మరియు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల పెన్షన్ ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని, అంతకుమించిన ఖర్చును బిఎస్ఎన్ఎల్ భరించాలని డిఓటి ఇచ్చిన ఆర్డర్‌ను రద్దు చేయాలని, పెన్షన్ ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌ను పరిశీలిస్తామని డిఓటి సెక్రెటరీ అన్నారు.

*15) బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్‌కు 30 శాతం పెన్షనరీ బెనిఫిట్సు సమస్య* మరియు ఇతర సమస్యలు బిఎస్ఎన్ఎల్ పరిధిలోనే వున్నాయి కాబట్టి బిఎస్ఎన్ఎల్ తో చర్చించి పరిష్కరించుకోవాలని డిఓటి సెక్రెటరీ అన్నారు.

***16) సాయంత్రం 7 గం.కు సమావేశం ముగిసింది. మరికొన్ని డిమాండ్స్ చర్చించాల్సి వున్నప్పటికీ సమయం లేనందున చర్చించలేదు. డిఓటితో ఈ సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగుతుంది.***

మొత్తంగా చూస్తే 2012-13 సంవత్సరానికి టీఆర్ఏఐ సిఫార్సుల ప్రకారం చెల్లించాల్సిన రు. 1250 కోట్లు చెల్లించేందుకు అంగీకరించటం, అదనముగా చెల్లించిన ఇన్‌కమ్ ట్యాక్సు వాపసు ఇప్పించేందుకు లెక్కలు సరిచూసేందుకు అంగీకరించటం, మరికొన్ని ఇతర డిమాండ్స్ పరిశీలించేందుకు అంగీకరించటం సానుకూల అంశాలు. మన సమ్మె ఒత్తిడి ఆ మేరకు పని చేసింది. ఈ హామీలు సక్రమంగా అమలయ్యేలా ఐక్యవేదిక తన కృషిని కొనసాగించాలి.

కానీ గ్రామీణ ప్రాంతాల ల్యాండ్ లైన్స్ పై వస్తున్న నష్టాలకు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించకపోవటం, బిడబ్ల్యూఏ స్పెక్ట్రమ్ చార్జి రు. 6724 కోట్లు వెంటనే రీఫండ్ చేసేందుకు అంగీకరించకపోవటం, ఎక్విప్‌మెంటు కొనుగోలుకు 1 శాతం వడ్డీతో అప్పు ఇచ్చేందుకు అంగీకరించకపోవటం బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు తగు విధముగా ముందుకు వచ్చేందుకు ప్రభుత్వం సుముఖముగా లేదని రుజువు చేస్తున్నది.

ఇంతేగాక ప్రభుత్వరంగ సంస్థల వాటాల అమ్మకాన్ని పెద్ద ఎత్తున జరపాలని, తద్వారా 2015-16 ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రు. 70,000 కోట్లు సంపాదించాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈపిఎఫ్ నిధులలో 5 శాతాన్ని షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టాలని నిర్ణయించింది. ఆ మేరకు ఈపిఎఫ్ నిధులకు ప్రమాదాన్ని తెస్తున్నది. ప్రభుత్వరంగాన్ని పునరుద్ధరించేందుకు నిరాకరించటం, ప్రభుత్వరంగాన్ని అమ్మటం, కార్మికహక్కులు నిరాకరించటం, సరళీకృత ఆర్థిక విధానాలలో ఒక భాగం. కాబట్టి ఈ విధానాలకు వ్యతిరేకంగా వివిధ రూపాలలో మన పోరాటాన్ని కొనసాగించాలి.

ఈ విధానాలను త్రిప్పికొట్టేందుకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా దేశవ్యాపిత సార్వత్రిక పోరాటాన్ని నిర్వహించాల్సిన అవసరం వున్నది. అటువంటి సార్వత్రిక సమ్మెకి తగు నిర్ణయం తీసుకునేందుకు మే 26న ఢిల్లీలో కార్మికవర్గ జాతీయ సదస్సు జరగబోతున్నది. రాజకీయ అభిప్రాయాలకు అతతీతముగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు (బిఎంఎస్, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, మొదలగునవి) మరియు స్వతంత్ర ఫెడరేషన్లు, యూనియన్లు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. ఈ సదస్సు నిర్ణయం ప్రకారం జరగబోయే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొనేందుకు, తద్వారా ప్రభుత్వరంగాన్ని, కార్మికహక్కులను కాపాడేందుకు జరిగే పోరాటాన్ని మరింత పటిష్టవంతం చేసేందుకు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సంసిద్ధం కావాలి.

**బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల ఐక్యత వర్ధిల్లాలి**

**కార్మికవర్గ ఐక్యత వర్ధిల్లాలి**

అభినందనలతో

**జె. సంపత్‌రావు**

సర్కిల్ సెక్రెటరీ